# వధువు కావాలి

రచన : గగనమూర్తి

'మలబారు'నుంచి పైకొచ్చి పార్కుకి వెళ్ళడమా, మానడమా అన్న సందిగ్ధంలో పడి చివరికి అగ్రహారం వేపు దారి తీసేను.

శాస్త్రి యింటికి వచ్చి చూసేసరికి వీధి అరుగు మీద వున్న గదితేలుపూ, కిటికీ తలుపులూ వేసి ఉన్నాయ్. ఎవరూ లేకుండానే ఒంటరిగా షికారు వెళ్ళవలసి వస్తుందేమో అన్న నిరాశ మావాడిమీద కోపంగా పరిణమించింది. ఏ సమయంలో వచ్చినా యింటిదగ్గర ఉండడు. ఎందుకయినా అనుమాన నివృత్తి చేసుకోవడం మంచిదని వెళ్లి గది తలుపు తీసి చూద్దునుగదా హారి! వీడి రసాన్ని దిరర్యా! శీగ్గా కుర్చీమీద భైఠాయించి మీదినుంచి వచ్చే గాజు కప్పు వెలుతురులో దీక్షగా ఏదో పుస్తకం చదివేస్తున్నాడు. పగలుకూడా చీకటి గదిలో ఎవరికీ తెలియకుండా తెగ చదివేస్తున్నాడని కాలేజీ కుంకలంతా ఏడుస్తున్నారంటే ఏడవరూ మరి? అక్కడికీ తెగించి 'బుక్‌వరమ్' అన్న బిరుదు, 'నేను అంతవాణ్ణి కానర్రా' అంటూన్నా వినకుండా వాడికి తగిలించారు—ప్రముఖులు.

నన్ను చూడగానే మావాడి ముఖంలో కత్తి వేటుకి నెత్తురుచుక్క లేదు. ఎందు కుంటుందీ? వాడి రహస్యం బయటి పడ్డాక.

"ఏమిరోయ్! బహుకాల దర్శనం...రా... కూర్చో...కాఫీ తెస్తాను" అంటూ చేతిలో పుస్తకాన్ని డస్కులో పెట్టి, తొందరలో తాళం వెయ్యడం మర్చిపోయి అవతల గదిలోకి దౌడు తీశాడు.

బహుకాల దర్శనం అంటూ గాభరా పడుతున్నాడేం చెప్మా. వీడికిగాని మతి పోలేదుగదా? వేగం పెళ్ళిచేసుకోరా అంటే వినడు. శ్రీమతే ఉంటే యిన్ని పాట్లుంటాయా? 'ఏమేవ్ రెండు' అనగానే రెండు కప్పుల కాఫీతో సహా హాజరవదూ? ఇంతకూ స్త్రీచేతి కాఫీ మావాడికి ప్రాప్తం ఉండొద్దూ.

వాడొచ్చేలోపుగా చదువుతూన్న దాన్ని చూదామని డస్కులోనుంచి తీసి పేజీలు తిరగేసేను. హా! కళ్ళు మణిగిపోతున్నాయ్. ఎక్కడివారో యీ తారలు? స్వర్లోకవాసులా, భూలోకవాసులా, సినీమాలోకవాసులా అన్న సందిగ్ధంలో పడి కొట్టుకుంటూంటే రెండు కప్పుల కాఫీతో సహా హాజరయేడు మావాడు.

"వీళ్లంతా ఎవర్రా?" అని అడిగేసరికి

"ఎవరు?" అంటూ నవ్వడం ప్రారంభించేడు. వాడి నవ్వు చూసి ఏంచెయ్యాలో తెలియక నేనూ




షేలెట్ క్విక్ రిట్


నిబ్బుకాగితానికి తాకగానే వ్రాయు స్వదేశీ సిరాలలో కెల్లా శ్రేష్ఠమైనది. ఈ పేరు గ్యారంటీ సూచించును. ఫౌంటన్ పెన్ కు క్విక్ రిట్ వాడుడు.


తయారుచేయువారు:— షెలెట్ బ్రదర్సు

8, లక్ష్మదాస్ వీధి, పి. టి. మద్రాస్

# చూస్తే నమ్మకం కలుగుతుంది




## ధరలు పడిపోవడం చూస్తే, డబ్బు కూడికచేసి రాబోయే రోజులకోసం మిగుల్చుకోడమే మేలనే సంగతి ఋజువవుతుంది.

గత సంవత్సరము ఈ యేడు మొదటి నెలలలోను ఎవ్వరూ డబ్బుకూడిక చెయ్యకుండా ఉన్నా, ప్రభుత్వంవారు కఠినంగా ధరల కంట్రోలు పెట్టకపోయిఉన్నా, బజారు సరుకుల ఉత్పత్తిని ఎక్కువ చేయించక పోయిఉన్నా, గత సంవత్సరంలో ఉండినట్టుగానే, ధరలు ఇంకా అపరిమితమైనంత హెచ్చుగానే ఉండేవి.

కాని, ప్రజలు తమంతట చేసుకొన్న కూడికవల్లనూ, ప్రభుత్వంవారు తీసుకున్న చర్యవల్లనూ వెలలు తక్కువయ్యేసరి. నగలు నాణేలయందు, ఆస్తియందు, సామగ్రీ సరుకులుకొనుటయందు తెలివి తక్కువగా ధనవ్యయంచేసినవారు, తాము చూస్తూఉండగానే తాముకొన్నవాటి విలువ తగ్గిపోవడం గ్రహించారు.

ఇంతటితో సరిపోలేదు. ధరలు ఇంకా తగ్గిపోగలవు. వివేకంతో ప్రవర్తించండి. పడిపోతున్న ధరలవలన వంచింపబడకండి.

పూర్వంవలెనే, ఈ నాడుకూడ, ధనం పెట్టుబడికి సర్వోత్తమమైన మార్గాలివి. ధరలు ఒక్కొక్క అణా తగ్గిపోయిన కొద్దీ, ఈ పెట్టుబడుల విలువ ఎక్కువవుతుంది:—
★ సహకారసంఘాలు ★ ఇన్సూరెన్సు (భీమా) ★ సేవింగ్సు బ్యాంక్ అకౌంటు ★ పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంక్ ★ ప్రభుత్వఋణాలు ★ దేశీయ సేవింగ్సు సర్టిఫికేటులు.

సుఖభోగవిలాసాలులేకుండా గడుపుకోండి. క్రొత్తవస్త్రాలూ, క్రొత్తసామానులూ, క్రొత్తఇళ్లూ, సైకిళ్లు, మోటారుకారులు కొనడానికి యుద్ధానంతరం కావలసినంత సమయం ఉన్నది. ఇప్పుడు డబ్బు మిగల్చండి, అప్పుడు ఖర్చు పెడుదురుగాని.

## వీలైనంత ఎక్కువగా
# కూడిక
## చెయ్యండి.
## మిగిల్చినదంతా పెట్టుబడి పెట్టండి

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి.

AAA 1114 TG

నవ్వడం ప్రారంభించేను. మరి నవ్వలేనంత వరకూ నవ్వేం.

"ఒకే హాస్యాలకేంగాని యివన్నీ ఎక్కడివిరా?" అని అడిగాను.

"ఎక్కడ -వేమిటి నీమొహం. సంపాయిస్తే వచ్చేయ్. ఒరేయ్, కొప్పడు తేకొప్పడు కాని నిజం చెప్పేస్తాను. నీకు తలకాయఉందికాని మెదడులేదు. ఈ ఆల్బమ్ ఎంత అమూల్యమైనదో తెలుసా. చికాకుగా ఉన్న సమయాల్లో యీ ఆల్బమ్ దగ్గరుంచుకుంటే వేడివేడి పనిచేస్తుంది".

కాఫీ సిప్ చేస్తూ అడిగాను "ఏ ఫోటోగ్రాఫరు దగ్గర కెళ్ళినా కావలసినన్ని అమ్మాయిల ఫోటోలు దొరుకుతయ్. ఇందులో నీప్రజ్ఞ ఏమిటుంది?"

"అనుకొంటున్నావుగాని ఆపని ఎంత ప్రమాదమో అసలు వాళ్లకు తెలుస్తే ముందర పళ్లూడగొట్టుకొని డెంటిస్టుదాకా వెళ్ళే పర్యంతం అవుతుంది."

ఇద్దరం కాఫీ పూర్తి చేశాం.

బీరువాలో ఉన్న ఆంధ్రపత్రిక నామీద విసిరాడు.

రెండో పేజీలో ఉన్న ప్రకటన!

"ఒక సంపన్న కుటుంబకుడూ, మంచి ఆదాయపరుడూ అయిన పాతికేళ్ల యువకునకు సౌందర్యమూ, చదువూ, నాగరికతా కలిగిన వధువు కావలెను. జాతి నిర్ణయము లేదు. ఫోటోగ్రాఫుతో యీ క్రింది చిరునామాకు వ్రాయవలెను.

—శాస్త్రి c/o ఆంధ్రపత్రిక.

---

ఒకడు:—కొంగను బతికి ఉండగానే ఎలా పట్టుకోవాలిరా?

ఇంకొకడు:—అది చెరువు ఒడ్డున వాలినప్పుడు మెల్లగా వెనకాలే వెళ్లి, వెన్నపూస దాని తలమీద పెడితే అది కరిగి దాని కళ్లలో పడుతుంది అప్పుడు గభాలున పీక పట్టుకోవడమే.

## పాలేళ్ళు

పాలేరు మీ తండ్రి
పనికత్తె తల్లి,
ప్రేత భూములవీమ
గోతిలో గుడిసె
పుట్టబోయే శిశువులోయ్!
పుట్టకండి!!

అగ్ని చేలల్లోన
అగలేరు
పైరుదేవికి సేవ
చేయనే లేరు
అమరులంతా మిమ్ము
అణచివేయ
నరజాతియే మిమ్ము
నరక మొదలిడును
పుట్టబోయే శిశువులోయ్!
పుట్టకండి!

చిన్నమ్మ మీయింట
చిటికిపోవ
పెద్దమ్మ నట్టింట
పెరిగియుండి
దారిద్ర్య దేవత
తాండవించు
మరణ భూతాలన్ని
నాట్యమాడు

మీ జాతి చెమటంత
వరదనదులై
మీజాతి రక్తమే
వడియేరులై
మీ జాతి శోకమే
పెనుపిడుగులై
భరత స్వాతంత్ర్యమున్
ఏమేమి చేసిందో!
పండబానిస లారోయ్
పుట్టకండి
భారతభూమికి స్వేచ్ఛ
ఉదయించనుంది!

—ఇంజేటి.